A1TV NEWS

APTEL 2023/16425

# నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంచిక :01 సంపుటి : 114 శుక్రవారం నవంబర్ 10- 2023 పేజీలు 4. వేల :4 /

విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము. జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260


ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

## చంద్రబాబు క్వాష్ పిటిషన్

# మరోసారి వాయిదా.

ఆంధ్ర ప్రగతి న్యూఢిల్లీ నవంబర్ 09: చంద్రబాబు క్వాష్ పిటిషన్ పై తీర్పు ఇప్పట్లో వచ్చేలా కనిపించడం లేదు. దీంతో చంద్రబాబుపై మోపబడిన ఇతర కేసుల విషయంలో సైతం వాయిదాల పర్వం కొనసాగుతోంది.స్కిల్ స్కాంలో తన అరెస్టులో సిఐడి నిబంధనలు పాటించలేదని చెబుతూ చంద్రబాబు సుప్రీంకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. తనపై కేసులు కొట్టివేయాలని కోరుతూ క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై సుదీర్ఘ వాదనలు కొనసాగాయి. అక్టోబర్ 20న తుది విచారణ పూర్తయింది. కానీ సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పు వెల్లడించలేదు. నవంబర్ 8న వెల్లడిస్తామని చెప్పినా.. ఈరోజు వరకు రిజిస్ట్రీ కాలేదు. దీంతో తీర్పు వెల్లడించలేదు.తాజాగా ఫైబర్ నెట్ కేసులో చంద్రబాబు దాఖలు చేసుకున్న ముందస్తు బెయిల్ పై విచారణ జరిగింది. అయితే ఈ నెల 30కు విచారణను వాయిదా వేస్తూ ధర్మాసనం తీర్పు చెప్పింది. జస్టిస్ అనిరుద్ధ బోస్, జస్టిస్ బేలా ఎం. త్రివేదిలతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. ఈనెల 30 వరకు చంద్రబాబును అరెస్టు చేయవద్దు అని ఆదేశాలు ఇచ్చింది. ఇదే సమయంలో స్కిల్ డెవలప్మెంట్ కేసు తీర్పు విషయంలో కూడా స్పష్టతనిచ్చింది. సెక్షన్ 17 ఏ నిబంధన ఈ కేసులోనూ ఉన్నందున స్కిల్ కేసు తీర్పు వచ్చాక.. ఫైబర్ నెట్ కేసు విచారిస్తామని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.

అయితే స్కిల్ స్కాంలో తుది తీర్పును దీపావళి తర్వాత వెల్లడిస్తామని అత్యున్నత న్యాయస్థానం స్పష్టతనిచ్చింది. తాజాగా ఫైబర్ నెట్ కేసు సైతం 17%ఝ% సెక్షన్ పరిధిలో ఉండడంతో.. స్కిల్ కేసు తీర్పు వచ్చాక విచారణ చేపడతామని తెలిపింది. అయితే కేసు ముగిసే వరకు అరెస్టు చేయవద్దన్న విన్నపాన్ని మన్నించాలని చంద్రబాబు తరపు న్యాయవాది సిద్ధార్థ లూథ్ర కోరారు. గత హామీ మేరకే ఉంటామని రాష్ట్ర ప్రభుత్వం తరపు న్యాయవాదులు స్పష్టం చేశారు. అదే సమయంలో ఈ కేసు విచారణను ఈనెల 23కి వాయిదా వేయాలని తొలుత ధర్మాసనం నిర్ణయించింది. అయితే సిద్ధార్థ లూథ్ర విజ్ఞప్తి మేరకు విచారణను సుప్రీంకోర్టు ఈనెల 30కి వాయిదా వేసింది. దీంతో క్వాష్ పిటిషన్ పై చంద్రబాబుకు అనుకూలంగా తీర్పు వస్తుందని ఆశించిన టిడిపి శ్రేణులకు నిరాశే మిగిలింది. వారికి మరికొన్ని రోజులు పాటు ఎదురుచూపులు తప్పలేదు.



## చంద్రబాబు ఇమేజ్‌ను దెబ్బతీసేందుకే వైసిపి ఫేక్ లేఖను సృష్టించింది.


ఆంధ్ర ప్రగతి అమరావతి నవంబర్ 09:.

తెలంగాణ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు మద్దతు ఇవ్వాలంటూ కమ్మ సామాజిక వర్గాన్ని చంద్రబాబు కోరినట్టు ఆయన పేరిట వైరల్ అవుతున్న లేఖ అవాస్తవమని టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.చంద్రబాబు ప్రతిష్ఠ దిగజార్చేందుకు వైఎస్ఆర్‌సిపి పన్నిన కుట్రలో ఇది భాగమని దుయ్యబట్టారు. ఈ మేరకు ఆయన అధికారంగా ఓ ప్రకటన విడుదల చేశారు.



వైఎస్ఆర్‌సిపి బతుకే ఫేక్ అని, ఫేక్ ప్రచారాలు, లేఖలనే ఆ పార్టీ నమ్ముకుందని అచ్చెన్నాయుడు విమర్శించారు. చంద్రబాబు రాసినట్టు ఈ లేఖను వైఎస్ఆర్‌సిపి ప్రచారంలో పెట్టడాన్ని ఖండించారు. చంద్రబాబు ఇమేజ్‌ను దెబ్బతీసేందుకు ఇలాంటి కుట్రలకు తెరలేపిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ కార్యకర్తలకు గానీ, అభిమానులకు గానీ ఎవరికి ఓటేయాలనే విషయంలో టిడిపి అధినేత ఎలాంటి సూచనలు చేయలేదని స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో ప్రచారంలో ఉన్న లేఖను నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు. లేఖలో చంద్రబాబు ఫోర్జరీ సంతకంపై పోలీసులకు ఫిర్యాదు చేస్తామని చెప్పారు. పోలీసులకు చిత్తశుద్ధి ఉంటే ప్రతిపక్ష పార్టీలు నేతలపై అసత్య ప్రచారాలకు పాల్పడుతున్న వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.


## డిసెంబర్‌లో పార్లమెంట్ శీతాకాల సమావేశాలు !



న్యూఢిల్లీ, నవంబర్ 9 :

పార్లమెంటు శీతాకాల సమావేశాలు డిసెంబర్ రెండో వారంలో మొదలవుతాయని సమాచారం. డిసెంబర్ 3న ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడ నుండటం తెలిసిందే. ఆ తర్వాత కొద్ది రోజులకే పార్లమెంటు సమావేశాలు మొదలవుతాయని, డిసెంబర్ 25న క్రిస్మస్‌కు ముందు ముగుస్తాయని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. భారతీయ శిక్షా స్మృతి, నేర శిక్షా స్మృతి, సాక్ష్యాధారాల చట్టాల స్థానంలో స్టాండింగ్ కమిటీ ఇటీవలే ఆమోదించిన కొత్త చట్టాలు ఈ సమావేశాల్లో పార్లమెంటు ముందుకు రానున్నాయి. కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్, ఎన్నికల కమిషనర్ల నియామక బిల్లు సైతం పార్లమెంటు వద్ద పెండింగ్‌లో ఉంది. శీతాకాల సమావేశాలు సాధారణంగా నవంబర్ మూడో వారంలో మొదలై క్రిస్మస్ ముందు ముగియడం ఆనవాయితీగా వస్తోంది.

## జగన్‌కు కోర్టుల ద్వారానే షాక్ ఇప్పించేందుకు బాబు ప్లాన్..!



ఆంధ్ర ప్రగతి అమరావతి నవంబర్ 09:

మంత్రులు, వైసీపీ నేతలు చంద్రబాబుని చాలా తక్కువ అంచనా వేస్తున్నారనిపిస్తోంది. అనారోగ్య సమస్యలను కారణంగా చూపి బెయిల్ పై బయటకు వచ్చిన చంద్రబాబు సమావేశాలు, ధర్నాలు నిర్వహించవద్దని హైకోర్టు ఆదేశించింది.అయితే తనను పరామర్శించడానికి వస్తున్నారు అంటూ వరుసగా రాజకీయ భేటీలు నిర్వహిస్తూనే ఈ కేసుల నుంచి ఎలా బయటపడాలో ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు. అష్ట దిగ్బంధం అంటే ఎదుటివారిని కదలనీయకుండా చేయడం. పద్మవ్యూహం మన శత్రువులకి దారి తెలియనివ్వకుండా చేసి విజయం సాధించడం. ఈ రెండింటిలో దిట్ట, వ్యూహ చతురుడు చంద్రబాబు. రాజకీయ చదరంగంలో అద్భుతమైన ఎత్తులు వేయగల నేత. ఊహించని విధంగా ఎత్తుకు పై ఎత్తు వేసి చంద్రబాబుని జైలుకి పంపాడు జగన్ మోహన్ రెడ్డి. ఎవరైనా ఎదగాలన్నా.. వాళ్లని తొక్కాలన్నా అందులో చంద్రబాబు వ్యూహం కచ్చితంగా ఉంటుంది.

అయితే ఆ వ్యూహాలను తట్టుకొని నిలబడ్డ మొదటి వ్యక్తి వైఎస్ రాజశేఖర్ రెడ్డి అయితే.. రెండో వ్యక్తి జగన్ మోహన్ రెడ్డి. నైతికమా.. అనైతికమా పక్కన పెడితే చట్టబద్ధమైన ఆట ఆడుతూ ప్రత్యర్థులను ఇరుకున పెడుతుంటారు. తనను జైలు లో పెట్టిన జగన్ ను దెబ్బతీసేందుకు చంద్రబాబు ప్రయత్నాలు మొదలు పెట్టారు. మనకి ఈ మధ్య బాగా వినిపించిన పేరు సీఐడీ డీజీ సునీల్ కుమార్. ఆయన్ను ఆశాఖ నుంచి తప్పించారు. అదే పేరు కలిగిన వ్యక్తి సుప్రీం కోర్టులో ఓ పిటిషన్ దాఖలు చేశారు. జస్టిస్ రమణ పై ముఖ్యమంత్రి హోదాలో జగన్లేఖ రాయగా.. దానిని సుప్రీంకోర్టు విచారించింది. విచారణలో జస్టిస్ రమణ పాత్ర లేదని తేలింది. దీంతో ఆయన సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ కావడం దిగిపోవడం కూడా జరిగిపోయాయి. ఈ విధానం సరికాదు అంటూ ధర్మాసనం వ్యాఖ్యానించి వదిలేసింది. ఇప్పుడు దీనిపై చర్యలు తీసుకోవాలని సుప్రీంకోర్టు లో పిటిషన్ వేశారు. న్యాయస్థానం పై జగన్ముఖ్యమంత్రి హోదాలో లేఖలు రాస్తే దానికి ప్రతిగా ఈ అంశాన్ని తెరపైకి తెచ్చి జగన్ ను చెక్ పెట్టాలని చంద్రబాబు యత్నిస్తున్నారు.

## పులివెందులలో శ్రీకృష్ణ ఆలయాన్ని ప్రారంభించిన సీఎం జగన్

**- అన్నమయ్య జిల్లాలో పలు వివాహ కార్యక్రమాలకు హాజరు**

**- అనంతరం కడప జిల్లాలోని సొంత నియోజకవర్గం పులివెందులలో పర్యటన**

**- వివిధ ప్రారంభోత్సవాలకు హాజరు**

ఏపీ సీఎం జగన్ ఇవాళ రాయలసీమ పర్యటనకు వచ్చారు. అన్నమయ్య జిల్లాలో పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న సీఎం, ఆ తర్వాత కడప జిల్లాలో అడుగుపెట్టారు. సొంత నియోజకవర్గం పులివెందులలో పలు కార్యక్రమాలకు హాజరయ్యారు.పులివెందులలో నూతనంగా నిర్మించిన శ్రీకృష్ణుడి ఆలయాన్ని ప్రారంభించారు. కొత్తగా నిర్మించిన శిల్పారామాన్ని ప్రారంభించిన అనంతరం, శ్రీస్వామి నారాయణ్ గురుకుల పాఠశాల నిర్మాణానికి ప్రారంభోత్సవం చేశారు. ఈ పాఠశాలకు ఏపీ ప్రభుత్వం 12 ఎకరాల భూమి కేటాయించగా... స్వామి నారాయణ్ సంస్థ రూ.60 కోట్లతో ఇంటర్నేషనల్ స్కూల్ నిర్మాణం చేపడుతోంది. ఈ కార్యక్రమం అనంతరం సీఎం జగన్ ఏపీ కార్ల్ వద్ద అగ్రికల్చర్, హార్టీకల్చర్ ల్యాబ్ ను ప్రారంభించారు. అంతేకాదు, పులివెందులలోని ఆదిత్య బిర్లా టెక్స్ టైల్ యూనిట్ ను కూడా పరిశీలించారు. అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు.



## నేను జైలుకు వెళ్లడానికి ఎర్రబెల్లి దయాకర్ రావు కారణం - రేవంత్ రెడ్డి



బీఆర్ఎస్ నేత, మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుపై టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తాను జైలుకు వెళ్లడానికి కారణం ఎర్రబెల్లి దయాకరరావే అని చెప్పారు. అప్పట్లో శత్రువులతో చేతులు కలిపి టీడీపీకి నమ్మక ద్రోహం చేశాడని విమర్శించారు. ఇక్కడ దోచుకున్న సొమ్మును అమెరికాలో పెట్టుబడులు పెడుతున్నాడని అన్నారు. ఈ ఎన్నికల్లో ఎర్రబెల్లికి బొంద పెట్టాలని ఓటర్లను కోరారు. పాలకుర్తిలో కాంగ్రెస్ విజయభేరి సభలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్, బీజేపీ కలిసి చేస్తున్న కుట్రలను అందరూ గమనిస్తున్నారని... ఈ ఎన్నికల్లో ఈ రెండు పార్టీలకు ప్రజలు బుద్ధి చెపుతారని అన్నారు. కాంగ్రెస్ నేతల ఇళ్లలో మాత్రమే ఐటీ దాడులు చేస్తూ భయభ్రాంతులకు గురి చేయాలని చూస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ నేతల ఇళ్లలో ఐటీ సోదాలు ఎందుకు జరగడం లేదని ప్రశ్నించారు.

# రెడ్ క్రాస్ సొసైటీ నంద్యాల జిల్లా కార్యాలయం, సేవా కేంద్రం ప్రారంబించిన జిల్లా కలెక్టర్,ఎమ్మెల్యే.





ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 09:
ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నంద్యాల జిల్లా కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్, రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ మనజీర్ జిలాని సామూన్, నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డిలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి బి పుల్లయ్య అడిషనల్ ఎస్పీ వెంకటరాముడు, మున్సిపల్ చైర్మన్ షేక్ మాబున్నిసా, జిల్లా కో ఆర్డినేటర్ డాక్టర్ జఫరుల్లా, కర్నూల్ రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ కేజీ గోవిందరెడ్డి, మాజీ చైర్మన్ శ్రీనివాసులు, నంద్యాల జిల్లా చైర్మన్ దస్తగిరి పర్ల, జనరల్ సెక్రెటరీ, జిల్లా కోపరేటివ్ అధికారి వెంకటసుబ్బయ్య,వైస్ చైర్మన్ మారుతి కుమార్, కోశాధికారి నాగేశ్వరరావు, కమిటీ సభ్యులు ఉస్మాన్ భాష, మద్దిలేటి, నాగశేషయ్య, చైతన్య, యాకూబ్, సురేంద్ర, నాగరాజు, మండల చైర్మన్ నాగేశ్వర్ రెడ్డి, డిఎఫ్ఓ రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యాలయంలో జిల్లా కలెక్టర్,ఎమ్మెల్యే పూజలు నిర్వహించి ప్రారంభించారు.
సందర్భంగా ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరంలో దాదాపు 25 మంది రక్తదానం చేశారని అలాగే అవయవదానం అంగీకార పత్రం పై దాదాపు 50 మంది సంతకాలు చేయడం జరిగిందని రెడ్ క్రాస్ చైర్మన్ దస్తగిరి పర్ల తెలిపారు రెడ్ క్రాస్ సేవ కేంద్రం ద్వారా ఆక్సిజన్ కన్సట్రేటర్స్, విల్ చైర్ లు అవసరమైన వారికి అందుబాటులో ఉంచుతామని తెలిపారు.ఎమ్మెల్యే శిల్పా రవి మాట్లాడుతూ రెడ్ క్రాస్ సొసైటీకి తమ అండదండలు ఎల్లప్పుడూ ఉంటాయని, రెడ్ క్రాస్ వారికి బ్లడ్ బ్యాంకు ఏర్పాటులో తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు.రెడ్ క్రాస్ సంస్థ అందరికీ అందుబాటులో ఉద్దేశంతో కార్యాలయం ఏర్పాటు చేయడం జరిగిందని రెడ్ క్రాస్ జిల్లా కార్యాలయం ద్వారా వ్యాప్తంగా ఉండే విద్యాసంస్థలలో ఫ్యాక్టరీలలో సిపిఆర్, ఫస్ట్ ఎయిడ్ పై శిక్షణలో ఇవ్వడంతో పాటుగా రక్తదానము అవయవ దానము సీజనల్ వ్యాధులు ఇతర సామాజిక అంశాల పైన అవగాహన సదస్సులు ఏర్పాటు చేయడంతో పాటు విరివిగా రక్తదాన శిబిరాలు వైద్య శిబిరాలు అధికారులు ప్రజాప్రతినిధుల సహకారంతో ఏర్పరచడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని అన్నారు.

# రెడ్ క్రాస్ సొసైటీ, సేవా కేంద్రం ప్రారంభం.

**-రక్తదానం చేసి ప్రాణదాతలు అవ్వండి.**

**-జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 09:
జిల్లాలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్నట్లు జిల్లా కలెక్టర్, రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు డా. మనజీర్ జిలాని సమూన్ పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని శ్రీనివాస సెంటర్ ఎన్టీఆర్ కాంప్లెక్స్ లో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ తో పాటు స్థానిక ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. మనజీర్ జిలాని సమూన్ పూజలు నిర్వహించి కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో దాదాపు 25 మంది రక్తదానం చేసిన వారిని అభినందిస్తూ ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని సూచించారు. నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవి మాట్లాడుతూ రెడ్ క్రాస్ సొసైటీకి తమ అండదండలు ఎల్లప్పుడూ ఉంటాయని, రెడ్ క్రాస్ వారికి బ్లడ్ బ్యాంకు ఏర్పాటులో తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. రెడ్ క్రాస్ సంస్థ అందరికీ అందుబాటులో ఉద్దేశంతో కార్యాలయం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రెడ్ క్రాస్ సంస్థ జిల్లా వ్యాప్తంగా ఉండే విద్యాసంస్థలు, ఫ్యాక్టరీలు, సిపిఆర్, ఫస్ట్ ఎయిడ్ పై శిక్షణ ఇవ్వడంతో పాటుగా రక్తదానం, అవయవ దానం, సీజనల్ వ్యాధులు ఇతర సామాజిక అంశాలపై అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే అధికారులు, ప్రజాప్రతినిధుల సహకారంతో విరివిగా రక్తదాన శిబిరాలు, వైద్య శిబిరాల ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు.రెడ్ క్రాస్ చైర్మన్ దస్తగిరి పర్ల మాట్లాడుతూ ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరంలో దాదాపు 25 మంది రక్తదానం చేశారని అలాగే అవయవదానం అంగీకార పత్రం పై దాదాపు 50 మంది సంతకాలు చేయడం జరిగిందని తెలిపారు. రెడ్ క్రాస్ సేవ కేంద్రం ద్వారా ఆక్సిజన్, కన్సట్రేటర్స్, వీల్ చైర్ లు అవసరమైన వారికి అందుబాటులో ఉంచుతామని తెలిపారు.



ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి బి పుల్లయ్య, అడిషనల్ ఎస్పీ వెంకటరాముడు, మున్సిపల్ చైర్మన్ షేక్ మాబున్నిసా, జిల్లా కో ఆర్డినేటర్ డాక్టర్ జఫరుల్లా, కర్నూలు జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ కేజీ గోవిందరెడ్డి, మాజీ చైర్మన్ శ్రీనివాసులు, జనరల్ సెక్రెటరీ, జిల్లా కోపరేటివ్ అధికారి వెంకటసుబ్బయ్య, వైస్ చైర్మన్ మారుతి కుమార్, కోశాధికారి నాగేశ్వరరావు, కమిటీ సభ్యులు ఉస్మాన్ భాష, మద్దిలేటి, నాగశేషయ్య, చైతన్య, యాకూబ్, సురేంద్ర, నాగరాజు, మండల చైర్మన్ నాగేశ్వర్ రెడ్డి, డిఎఫ్ఓ రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# స్టాండింగ్ క్రాఫ్‌కు నీరు ఇవ్వండి.

**-రీసర్వే కార్యక్రమాన్ని వేగవంతం చేయండి. -జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్.**



ఆంధ్ర ప్రగతి నంద్యాల, నవంబరు 09:
రైతులు వేసుకున్న పంటలు ఎండిపోకుండా నీటి వనరుల లభ్యతను బట్టి స్టాండింగ్ క్రాఫ్ కు నీరు ఇచ్చేందుకు వ్యవసాయ శాఖ, ఇరిగేషన్ అధికారులు సంయుక్తంగా పకడ్బందీ ప్రణాళిక రూపొందించి ఆ మేరకు అమలు చేయాలని జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ ఆదేశించారు.
గురువారం విజయవాడ ఏపీ సచివాలయంలోని సీఎస్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి రెవెన్యూ, రీసర్వే, ఎంపీఎఫ్సి గోడౌన్లకు భూ కేటాయింపు, వ్యవసాయం, పశుసంవర్ధక, డెయిరీ డెవలప్మెంట్, హౌసింగ్, ఇంటి పట్టాలు, ఇళ్ల నిర్మాణం, పీఆర్ %ఆ% ఆర్డీ ప్రాధాన్యత భవనాలు, ఉపాధి హామీ - వేజ్ జనరేషన్, స్వామిత్ర, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్.జవహర్ రెడ్డి సమీక్ష నిర్వహించారు.
కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టరు జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ తో పాటు జిల్లాధికారులు పాల్గొన్నారు.
వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్లో రైతులు వేసుకున్న పంటలు ఎండిపోకుండా సాగునీటిని అందించేందుకు వ్యవసాయ, ఇరిగేషన్ అధికారులు పటిష్ట ప్రణాళిక రూపొందించి ఆ మేరకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రబీ సీజన్ లో రైతులకు అవసరమైన నాణ్యమైన విత్తనాలు ఎరువులు సిద్ధంగా వుంచుకొని రైతు భరోసా కేంద్రాల ద్వారా పంపిణీ చేయాలని వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు.జిల్లాలో మూడో ద క్రింద 150 గ్రామాల్లో చేపట్టిన రీ సర్వే పనులు ప్రభుత్వం నిర్ధేశించిన గడువు డిసెంబర్ 31 నాటికి పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. రీ సర్వే ప్రక్రియ పారదర్శకంగా చేపట్టి పూర్తి చేయాలన్నారు. గ్రామాలలో డ్రోన్ ఫ్లై, ఓఆర్ఐ, బౌండరీ కన్ఫర్మేషన్, గ్రౌండ్ వాల్యుయేషన్, సెక్షన్ 13 నోటిఫికేషన్, తదితరాలలో వారం వారం ప్రగతి సాధించాలన్నారు. రీ సర్వే పూర్తయిన గ్రామాల్లో స్టోన్ ప్లాంటేషన్ ప్రక్రియను కూడా వేగంగా పూర్తి చేయాలన్నారు. జనవరి 31 నాటికి రీ సర్వే జరిపిన అన్ని గ్రామాల్లో హద్దురాళ్ళు పాతే ప్రక్రియ పూర్తి కావాలని కలెక్టర్ ఆదేశించారు. జగనన్న లేఔట్ ల కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు పెండింగ్ లో ఉన్న గృహ నిర్మాణాల పనులను వెంటనే పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. పంచాయతీరాజ్ మరియు ఉపాధి హామీ పథకాల కింద చేపట్టిన నిర్మాణ పనులు కూడా నిర్దేశిత గడువులోగా పూర్తి కావాలని పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.
ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రావు, పంచాయతీరాజ్ ఎస్ఈ రామ్మోహన్ వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# పాణ్యంలో నేషనల్ హై వే అధికారులు ప్రజలను కాపాడాలి.

ఆంధ్ర ప్రగతి పాణ్యం నవంబర్ 09: పాణ్యం లో నేషనల్ హైవే సర్వేస్ రోడ్డు గుంతలు పడి స్థానిక కె ఆర్ ఆర్ స్కూల్ అనుకోని ఉన్న సర్వీసు రోడ్డు లో గ్రామపంచాయతీ పైపు లీకు అయి, నీరు రోడ్డు మీద నిలబడుతుంది. అని సిపిఎం జిల్లానాయకుడు రామరాజు మాట్లాడుతూ విద్యార్థులుకు ప్రజలకు వాహన దారులకు, ప్రమాదాలు జరుగుతున్నా అధికారులు నిమ్మకు నీరుతినట్టుగా ప్రవర్తిస్తున్నారు. కొన్ని నెలలుగా నేషనల్ హై వే అధికారులకు దృష్టికి తెలియచేసిన పట్టించుకోవడం లేదని ఈ రోజు సీఐటీయూ, మండలకార్యదర్శి భాస్కర్ , ఎస్, ఎఫ్, ఐ నాయకులు,, ప్రతాప్ ఆటో యూనియన్ కార్మికులురంగన్న, తిక్కస్వామి, నాగరాజు రోడ్డు మీద నిరసన నిర్వహించడం జరిగినది. ఇలాగే నిర్లక్ష్యం గా ప్రవర్తిస్తే కలెక్టర్ ఆఫీసును ముట్టడిస్తామని అన్నారు

# గోస్పాడు గ్రామంలో పల్లెకు పోదాం కార్యక్రమం.



ఆంధ్ర ప్రగతి గోస్పాడు నవంబర్ 09:
నవరత్నాలు ఆంధ్రుల ప్రగతికి రథచక్రాలు అన్న నినాదంతో మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమం చేపట్టిన ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి.
వైసిపి ప్రభుత్వం లో గోస్పడు మండలం కు 26 కోట్ల 82 లక్షల 91 వేల రూపాయలు సంక్షేమ పథకాల ద్వార అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి దన్న ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి.ప్రజలకు మంచి చేస్తుంటే ప్రతిపక్ష పార్టీ నాయకులు ఓర్చుకోలేక కడుపు మంటతో అసత్యాలు ప్రచారం చేస్తున్నరన్న ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి.
జగనన్న ఆరోగ్య సురక్ష ద్వార ప్రతి ఇంటికి వైద్య సేవలు అందించడంతో ప్రజలు ఆరోగ్యంగా ఉన్నారు.టిడిపి నాయకులు చంద్రబాబు నాయుడు మాయ మాటలు ప్రజలు నమ్మే స్థితిలో లేరన్న ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి.

## వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంను లాంచనంగా ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నిసా.



నంద్యాల మా ప్రతినిధి నవంబర్ 09 ప్రతిపక్ష నాయకులందరూ ఒక్కటైనా 2024 ఎన్నికల్లో ఏపీ ప్రజలు మళ్ళీ జగనన్నకు పట్టాభిషేకం చేయడం తధ్యమని చైర్ పర్సన్ మాబున్నిసా అన్నారు. గురువారం పొన్నాపురం 1వ సచివాలయం నందు వైకాపా ఇన్ ఛార్జ్ శ్రీరాములు అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఆంధ్రప్రదేశ్ కు జగన్ ఎందుకు కావాలంటే (వై ఏపీ నీడ్స్ జగన్) మున్సిపల్ కమిషనర్ రవి చంద్రా రెడ్డి అసిస్టంట్ కమీషనర్ వెంకట దాస్ పాల్గొన్నారు .ముందుగా సచివాలయ కన్వీనర్లు,గృహ సారథులు, నాయకులు,కార్యకర్తలతో కలిసి 1వ సచివాలయంకు చేరుకొని డిబిటి -నాన్ డిబిటి ద్వారా అందిస్తున్న నవరత్నాల పథకాల అమలు సంబంధించిన డిస్ ప్లే బోర్డును ఆవిష్కరించినారు .ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ,వై నీడ్స్ ఏపీ జగన్ కార్యక్రమం ద్వారా మరోసారి ప్రతి గడపకు వెళ్లి 2014 చంద్రబాబు పాలన, 2019 నుంచి జగనన్న అందిస్తున్న పాలనా వ్యత్యాసంను వివరిస్తూ మళ్ళీ ఆంధ్రప్రదేశ్ కు జగన్ ఎందుకు కావాలంటే అనే విషయాన్ని వివరిస్తూ వైకాపా ముఖ్య నాయకులు,సచివాలయ కన్వీనర్లు,గృహ సారథులు, వాలింటర్లతో కలిసి గృహాలను సందర్శించడం జరుగుతుందని ఆయన అన్నారు. . ఈకార్యక్రమంలో సచివాలయ కన్వీనర్లు,గృహ సారథులు, కార్యకర్తలు,వైయస్సార్ అభిమానులు పాల్గొన్నారు.

# 10న మిడుతూరు మండలంలో జగనన్నకు చెబుదాం - స్పందన కార్యక్రమం.

**-జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల, నవంబర్ 09:
వారంలో ప్రతి బుధవారం, శుక్రవారం మండల స్థాయిలో జగనన్నకు చెబుదాం - స్పందన కార్యక్రమంలో భాగంగా ఈనెల 10వ తేదీ మిడుతూరు మండల కేంద్రం వెలుగు ఐకెపి కార్యాలయ ఆవరణలో మండల స్థాయి జగనన్నకు చెబుదాం - స్పందన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 10వ తేదీ మిడుతూరు మండల కేంద్రం వెలుగు ఐకెపి కార్యాలయ ఆవరణలో ఉదయం 10 గంటలకు మండల స్థాయి జగనన్నకు చెబుదాం - స్పందన కార్యక్రమం ద్వారా ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరిస్తామన్నారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లాకలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.



- వందల ఎకరాల్లో వరి పంట నేలపాలు.
- సమాచారమే లేదంటున్న జిల్లా వ్యవసాయ అధికారి.
-చూద్దాం చేద్దాం అంటున్న జిల్లా వ్యవసాయ అధికారి.
- పట్టించుకోని వ్యవసాయ అధికారులు.

## అకాల వర్షానికి

# అన్నదాతల కంట కన్నీరు..!

ఆంధ్ర ప్రగతి బండి ఆత్మకూరు నవంబర్ 09:

గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలు తీవ్రమైన గాలుల దాటికి బండి ఆత్మకూరు మండలంలోని బండి ఆత్మకూరు సింగవరం ఈర్నపాడు ఏ కోడూరు పార్నపల్లి సంత జూటూరు తదితర గ్రామాల్లో దాదాపు 1000 నుండి 1500 ఎకరాల్లో వరి పంట వర్షార్పణం కావడంతో రైతన్నలు కన్నీటి పర్యంతం అవుతున్నారు. మంగళ బుధవారం వర్షాలు గాలులు అన్నదాతను పాతాళానికి తొక్కేశాయి. దాదాపు ఎకరాకు 40,000 పెట్టుబడి పెట్టి చివరి క్షణంలో గాలి వర్షం రావడంతో వంట కాస్త నేలపాలు కావడంతో అన్నదాత కంట కన్నీరు వస్తుంది. మండలంలో ఇంత నష్టం జరిగిన మండల వ్యవసాయ అధికారులు గ్రామ వ్యవసాయ అధికారులు పొలాలను పరిశీలించి రైతులకు అభయం ఇవ్వాల్సింది పోగా అటువైపు వచ్చిన దాఖలాలు లేవని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై జిల్లా వ్యవసాయ అధికారులతో మాట్లాడగా నిర్లక్ష్యంగా మా దృష్టికి రాలేదని చూద్దాంలే అని సమాధానం చెబుతున్నాడు అంటే రైతుల పట్ల వ్యవసాయ అధికారులకు ఎంత చిత్తశుద్ధి ఉందో అవగతం అవుతుంది. దేశానికి పట్టడం అన్నం పెట్టే రైతన్నకు కష్టం వస్తే చూద్దాం చేద్దాం అని మాట్లాడడం అన్నదాతలను అవమానపరచడం కాదా అని పలువురు ఆరోపిస్తున్నారు. బండి ఆత్మకూరు మండలంలోని వివిధ గ్రామాల్లో కౌలు రైతులైన అవుతాల నాగేశ్వర్ రెడ్డి శ్రీరామ్ రెడ్డి సుబ్బారెడ్డి పిచ్చిరెడ్డి ప్రతాపరెడ్డి రాజు తదితరులు తీవ్రంగా నష్టపోయారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ దృష్టి సారించి నష్టపోయిన రైతులను పోవాలని ప్రభుత్వానికి తెలియజేసి నష్టపరిహారం అందేలా చూడాలని అన్నదాతలు కోరుతున్నారు.



## బనగానపల్లె ప్రధానోపాధ్యాయురాలు పైచర్యలు తీసుకోవాలి. ఏపీటీఎఫ్

ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 09:

బనగానపల్లె పట్టణంలోని జిల్లా పరిషత్ బాలురు ఉన్నత పాఠశాల లో ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న ఆర్. జానకి పై వచ్చిన ఆరోపణలపై విచారణ చేసి తగు చర్యలు తీసుకోవాలని ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నగిరి. శ్రీనివాసులు నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి కె. సాంబశివుడు గురువారం జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ కె. సుధాకర్ రెడ్డి కి మెమోరాండం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ బనగానపల్లె పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మంగళవారం భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు, ఏపీటీఎఫ్ నంద్యాల జిల్లా అధ్యక్షుడు మరియు నంద్యాల జిల్లా ఫ్యాప్టో చైర్మన్ బి. మాధవ స్వామి సెలవులో ఉన్నాడని ఆరోజు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్. జానకి పదవ తరగతి గదికి వెళ్లి బి. మాధవస్వామిని అలాగే బాల, బాలికలను అసభ్య పదజాలంతో దూషించారనివారు అన్నారు. నిర్మాణాత్మక మూల్యాంకన పరీక్షలు %×,××% కు కలిపి 60 రూపాయలు విద్యార్థుల నుండి వసూలు చేశారని , పాఠశాలలో చదివే బాలికలను అదే పట్టణంలో ఉన్న బాలికల



పాఠశాలలో చేరమని బాలికలపై ఒత్తిడి చేయడం వల్ల వారు మానసిక ఒత్తిడికి గురవుతున్నారని వారన్నారు. ఆర్. జానకి గారు గతంలో పనిచేసిన జిల్లా పరిషత్ బాలికలు ఉన్నత పాఠశాల అవుకు, ప్రభుత్వ ఉన్నత పాఠశాల సంజామల మరియు బనగానపల్లెలో పనిచేశారని, అక్కడ కూడా ఇలాగే వివాదాలు సృష్టించి ఉపాధ్యాయులను, విద్యార్థులను ఇబ్బందులకు గురి చేసేవారని వారు అన్నారు. కావున జిల్లా విద్యాశాఖ అధికారి గారు పై విషయాలను కూలంకషంగా విచారణ చేసి తగు చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారిని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ నంద్యాల జిల్లా కార్యదర్శులు ఆవుల మునిస్వామి, ఎం. పవన్ కుమార్, గడివేముల మండల శాఖ ప్రధాన కార్యదర్శి మానపాటి రవి , సిరివెళ్ల మండల శాఖ ప్రధాన కార్యదర్శి నగిరి. వెంకటేశ్వర్లు నంద్యాల పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి ఎం. నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## హిందీ, తెలుగు భాషలు రెండు కళ్ళు

## -: డా. యార్లగడ్డ లక్ష్మీప్రసాద్

జాతీయభాష హిందీ, మాతృభాష తెలుగు ప్రాశస్త్యాన్ని నలుదిశలా చాటిచెప్పేందుకు తన వంతుగా నిరంతరం కృషి చేస్తానని పార్లమెంట్ మాజీ సభ్యులు, సాహితీవేత్త డాక్టర్. యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ అన్నారు.గురువారం విశాఖపట్నం ఆంధ్రా యూనివర్సిటీ హిందీ భవన్ లో జర్నలిస్ట్ సంఘ నాయకులు, సీనియర్ పాత్రికేయులు నిమ్మరాజు చలపతి రావు యార్లగడ్డ ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్బంగా యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ మాట్లాడుతూ హిందీ, తెలుగు భాషలు తనకు రెండు కళ్ళు లాంటివని, వాటి గొప్పతనాన్ని తెలియజెప్పే సాహితీ ప్రక్రియను కొనసాగిస్తానన్నారు. యార్లగడ్డ ఈ నెల 24న జరగనున్న తన 70 వసంతాల ఉత్సవాన్ని పురస్కరించుకొని ఆహ్వానపత్రికను చలపతిరావుకు, జర్నలిస్ట్ డి. హరనాథ్ కు అందజేశారు.అనంతరం ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ డాక్టర్ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ ను సత్కరించారు.



## నూతన గదుల నిర్మాణానికి

## రూ. 25వేల రూపాయలు విరాళం.

-వైసిపి నాయకులు గజ్జ పెద్ధపక్కీరయ్య




ఆంధ్ర ప్రగతి మహానంది నవంబర్ 09:

మహానంది మండలం గాజులపల్లె గ్రామంలోని వెలిసిన మౌలాలి స్వామి మకానం వద్ద నూతనంగా నిర్వహిస్తున్న గదులకు నిర్మాణానికి విరాళంగా రూ. 25 వేల రూపాయలను గురువారం అందజేశారు. గాజులపల్లె గ్రామానికి చెందిన గజ్జ పెద్ద రామసుబ్బయ్య కుమారుడు గజ పెద్ద పకీరయ్య మౌలాలి స్వామి మకానం కమిటీ సభ్యులకు రూ.25వేల రూపాయలు విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## 25 వ సారి బ్లడ్ డొనేట్ చేసిన ముద్దం నవీన్.

ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 09:



కర్నూలులోని ఒక ప్రముఖ ఆసుపత్రిలో ఒక పేషెంట్ కు అత్యవసరంగా %ూాంజవ% రక్తం కావాలని సమాచారం తెలుసుకున్న ముద్ద%శీ% నాగ నవీన్ కర్నూల్ గౌరీ గోపాల్ హాస్పిటల్ ఎదురుగా ఉన్న అక్షయ బ్లడ్ బ్యాంక్ నందుకు వచ్చి తన ఏ పాజిటివ్ రక్తాన్ని దానం చేసి ఆ పేషెంట్ ప్రాణాలు కాపాడటంలో సహాయపడటం జరిగిందని. సమయానికి స్పందించి రక్తదానం చేసిన రక్తదాత నవీన్ గారికి ప్రముఖు అభినందనలు తెలిపారు. అలాగే పేషెంట్ తరుపు బంధువులు ధన్యవాదాలు తెలిపారు.

## పల్లె పోదాం కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ఆర్ధర్.



ఆంధ్ర ప్రగతి నందికొట్కూరు నవంబర్09: పాములపాడు మండలం, కొత్త బానకచర్ల గ్రామంలో జరిగిన పల్లెకు పోదాం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన శాసనసభ్యులు శ్రీ తొగురు ఆర్ధర్.ఈ కార్యక్రమంలో రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీ రామ సుబ్బయ్య , వైస్ ఎంపీపీ బండ్లమూరి. వెంకటేశ్వర్లు గారు, మండల కో ఆప్టేడ్ నెంబర్ ముర్తుజ అలీ , గ్రామ వైసీపీ నాయకులు ఓబుల్ రెడ్డి , మైల.స్వామిదాసు, వైసీపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు శ్రీ గ్రంధి. పీరయ్య గారు, మండల నాయకులు ముడియాల. వెంకట రమణారెడ్డి, వెంపెంట గ్రామ సర్పంచ్ శ్రీమతి మాణిక్యమ్మ, వైసీపీ నాయకులు మురహరి.రాజన్న, శివలింగం, శ్రీమతి. రాములమ్మ, షేక్ షావలి, దానమయ్య, గంటా. రమేశ్, కోడి.ఆనంద్, గౌస్, ఎంపీటీసీ బషీర్, మద్దూరు. రామలింగేశ్వర రెడ్డి, గంటా.మధు, బ్రహ్మయ్య, మధు, తిరుపతయ్య, ఆచారి, మండల తహసీల్దార్ శ్రీమతి రత్న రాధిక, మండల అభివృద్ధి అధికారి గోపి కృష్ణ , ఈ ఓ ఆర్ డి శ్రీనివాస నాయుడు గారు, సంభందిత ప్రభుత్వ అధికారులు, ఇతర వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## ఉర్దూ సాహిత్య కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా"

## ఉర్దూ భాష దినోత్సవ వేడుకలు".

-రాష్ట్రం లో రెండోవ అధికార భాషా ఉర్దూ ను పక్కగా అమలు చేయుటకు తమ వంతు కృషి చేస్తా..

-ఆంధ్రప్రదేశ్ మాజీ ఉర్దూ అకాడమీ చైర్మన్ మరియు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యుడు %d% ఇన్చార్జ్ చైర్మన్ శ్రీ డా. ఎస్ఎండి. నౌమాన్.



ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 09:




నవంబర్ 9వ తేది ప్రముఖ ఉర్దూ కవి డా. మహమ్మద్ ఇక్బాల్ జయంతి పురస్కరించుకుని ఉర్దూ సాహిత్య కమిటీ "కార్వానె ఉర్దూ" జిల్లా కన్వీనర్ సి. అబ్దుల్ అజీజ్, అధ్యక్షులు అంజద్ షరీఫ్ ఆధ్వర్యంలో స్థానిక వివేకానంద ఆడిటోరియం లో ఉర్దూ భాష దినోత్సవం వేడుకలు ఘనం గా నిర్వహించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా పాల్గోనా డా నౌమాన్ మాట్లాడుతూ ధార్మికం గా, లౌకికం గా ప్రసిద్ద చెందిన ఉర్దూ కవి డా. మహమ్మద్ ఇక్బాల్ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకుంటున్న కార్వానె ఉర్దూ కమిటీ నాయకుల ను అభినందించారు.. ఆంధ్ర ప్రదేశ్ లో ఉర్దూ భాష ను బలోపేతం చేసేందుకు, రెండువ అధికార భాషా గా ఉర్దూ ను పక్కగా అమలు చేయుటకు తమ వంతు కృషి చేస్తానని తెలిపారు. ఉర్దూ భాష దినోత్సవం ను ప్రతి యేడాది నంద్యాల లో ఘనంగా నిర్వహించటకు తమ సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమం లో మునిసిపల్ చైర్మన్ మహబూన్నిసా, ఉర్దూఅకడమి డైరెక్టర్ అయుబ్ హుస్సేన్, ఉర్దూఅకడమి బోర్డ్ డైరెక్టర్ అబ్దుల్ శుకుర్, జమాతె ఇస్లామీ హింద్ అధ్యక్షుడు కార్వానె ఉర్దూ వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్దుల్ సమద్, మున్సిపల్ కోఆప్షన్ నెంబర్ సలాముల్లా, కార్వానె ఉర్దూ కౌ. కన్వీనర్స్, ఫఖిర్ అహ్మద్, షోయబ్జమాన్, జమీలొద్దీన్, షమీమ్ బాను, ఎండి. ఇక్బాల్, ఎస్ఎండి యూనస్ తదితరులు పాల్గొన్నారు.

## ఎలుగుబంటి సంచరిస్తుంది వాహనదారులు జాగ్రత్తగా వెళ్లాలి.

ఆంధ్ర ప్రగతి మహానంది నవంబర్ 09:



మహానంది మండలం, ఎం సి ఫారం గ్రామ సమీపం నందు పాలేరు వాగులో ఎలుగుబంటి సంచరిస్తున్నట్లు సమాచారం. వివరాల్లోకి వెళితే మహానంది నుండి ఏం సి ఫారం గ్రామానికి వస్తుండగా రాత్రి 8.30 గంటల సమయంలో ఓ యువకుడు హఠాత్తుగా ఎలుగుబంటిని చూసి భయపడినట్లు సమాచారం. కావున అటుగా వెళు తున్నటువంటి వాహనదారులు, గ్రామస్తులు చుట్టుపక్కల చూసుకుంటూ వెళ్లాలని కోరిన మహానంది ఫారెస్ట్ బీట్ ఆఫీర్ ప్రతాప్ కోరడమైనది.

## సంపాదకీయం

# ప్రచారంలో సోషల్ మీడియాదే హల్‌చల్ !

గురువారం 9-11-2023

సామాజిక మాధ్యామల ప్రచారం,ప్రాధాన్యం పెరిగిన తరవాత ఇప్పుడు ప్రతి పనికి దానిని బాగా వాడుతున్నారు. ప్రధానంగా ఎన్నికల సమయంలో దీని ప్రాధాన్యం ఇక చెప్పక్కరలేదు. గ్రామస్థాయిలోనే సమాచారం నేరుగా ప్రజలకు క్షణాల్లో చేరిపోతోంది. ఈ క్రమంలో ఈ మధ్య ఆక్సిజన్, ఓటు అంటూ తెగ ప్రచారం సాగుతోంది. ప్రాణికి ఆక్సిజన్ ఎంత అవసరమో..ప్రజాస్వామ్యం బతకాలంటే 0 2 అంతే అవసరమంటూ ఫార్వర్డులు విపరీతంగా వస్తున్నాయి. ప్రతి ప్రాణి జీవించాలన్నా.... ఊపిరితో మనుగడ సాగించాలన్నా ప్రాణవాయువు ముఖ్యం. అది లేకుంటే జీవుల మనుగడే లేదు. ఏ జీవి కూడా బతికే అవకాశం లేదు. జీవుల మనుగడకు మూలమైన ప్రాణవాయువు ఆక్సిజన్. దీన్ని రసాయన శాస్త్రంలో ఆంగ్ల అక్షరంలో 02 (ఓటు) అని అంటారు. అంటే ఓటూ అనేది జీవుల మనుగడకు అవసరమైన ఆక్సిజన్ మూలకం. అదే విధంగా ప్రజాస్వామ్యం మనుగడకు కూడా 'ఓటు' ఎంతో ప్రధానం. అర్హత గల ఓటర్లందరూ తమ ఓటు హక్కును వినియోగించిననాడే ప్రజాస్వామ్యం బలపడుతుంది. మనగలుగుతుంది. ప్రజాస్వామ్య వ్యవస్థ ప్రారంభమైన నాటి నుంచి ప్రభుత్వాలు ఓటర్లలో చైతన్యం తెచ్చేందుకు ఎన్ని కార్యక్రమాలు చేపట్టినా ఓటర్లంతా పూర్తిగా తమ హక్కు వినియోగించుకోవడం లేదు. ఓటుహక్కు ఉన్న వారంతా ఓటేయకపోతే ప్రజాస్వామ్యం నిర్వీర్యం అవుతుంది. అందుకే జీవులు బతకాలన్నా...ప్రజాస్వామ్యం మనుగడ సాగించాలన్నా ఓటు అవసరమే..అన్న సందేశంతో సోషల్ మీడియాలో ప్రచారం తెగ హల్‌చల్ చేస్తోంది. ఇలా సోషల్ మీడియాకు ఉన్న ప్రాధాన్యాన్ని గుర్తించినందునే..రాజకీయ నేతలంతా తమ ప్రచారానికి ఇప్పుడు సోషల్ మీడియాను అతిగా వాడుకుంటున్నారు. ఒకప్పుడు ఎన్నికల ప్రచారం అంటే బహిరంగ సభలు, ర్యాలీలు, ఇంటింటి ప్రచారం. ఆ తర్వాత ప్రచార రథాలు, ఫ్లెక్సీలు, కరపత్రాలు, పోస్టర్లు ద్వారా ప్రజలను ఆకట్టుకునేవారు. అభ్యర్థులు వీధి వీధి తిరిగి ప్రజలను కలిసి తాము చేసిన అభివృద్ధిని వివరించేవారు. ప్రస్తుతం ఎన్నికల ప్రచారంలో ట్రెండ్ మారింది. వాయు వేగంతో సమాచారాన్ని ప్రజలకు చేరవేసేలా సోషల్ మీడియాను ప్రచార సాధనంగా మలుచుకుంటున్నారు. డిజిటల్ యుగంలో సామాజిక మాధ్యమాలను ఉపయోగించుకుని అన్ని పార్టీలు తమ ప్రచారాన్ని హోరెత్తిస్తున్నాయి. రాష్ట్రంలో చేసిన అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు అధికారపార్టీ ప్రయత్నిస్తుంటే, పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రతిపక్షాలు ఎండగడుతున్నాయి. ప్రస్తుత శాసనసభ ఎన్నికల ప్రచారం ఊపందుకుంటోంది. అభ్యర్థుల నామినేషన్ల పక్రియ త్వరలో ముగియనుండటంతో అభ్యర్థుల విజయం కోసం ఆయా పార్టీల కార్యకర్తలు సామాజిక మాధ్యమాల్లో ప్రచారం మార్మోగిస్తున్నారు. అభ్యర్థులు సైతం ప్రచార సమయం సరిపోక సామాజిక మాధ్యమాలపై ఆధారపడుతున్నారు. ఇందుకు ప్రత్యేకంగా సాంకేతిక నిపుణులను నియమిం చుకున్నారు. ఆయా పార్టీల కార్యాలయాల్లో కూర్చొని కొత్త తరహా ప్రచారం చేస్తున్నారు. వెంట వెళ్తూ ఎప్పటికప్పుడు అభ్యర్థుల ప్రచారాన్ని కొత్తపుంతలు తొక్కిస్తున్నారు. ఎప్పటి కప్పుడు చిత్రాలు, తాజా అంశాలను సామాజిక మాధ్యమాల్లో పొందుపరుస్తు న్నారు. దీంతో నిత్యం సెల్ ఫోన్లల్లో అభ్యర్థుల ప్రచారం ఊపందుకుంటోంది. ఇప్పటికే ప్రధాన పార్టీలన్నీ తమతమ ప్రచారాలను విస్తృతం చేసేందుకు సోషల్ మీడియా ప్రచారకర్తలను నియమించుకున్నారు. వారికున్న సాంకేతికత ప్రతిభను బట్టి రూ.10 వేల నుంచి రూ.లక్ష దాకా చెల్లిస్తున్నారు. ఇక అభ్యర్థులు ప్రచారానికి వెళ్లినప్పుడు ఒకరిద్దరు సోషల్‌మీడియా బాధ్యుల ను కూడా వెంటబెట్టుకుని వెళ్తున్నారు. ఓపక్క అభ్యర్థి తమ ప్రచారంలో భాగంగా మాట్లాడుతుండగానే తక్షణమే ఆయా అంశాలను పొందుపర్చి అభ్యర్థుల చిత్రాలు, వీడియోలతో వివిధ సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెడ్తున్నారు. గతంలో ఓ సామాజిక మాధ్యమం గ్రూప్‌లో సభ్యుల పరిమితి కేవలం 250 మాత్రమే ఉండేది. ప్రస్తుతం 1200 సభ్యులను గ్రూప్‌లో చేర్చుకునే వెసులుబాటు ఉంది. ఒకేసారి 1200 మంది చూస్తారని ఆ సామాజిక మాధ్యమాన్ని విస్తృతంగా వినియోగించుకుంటున్నారు. ఇక పార్టీ కార్యాలయాలలో ఏర్పాటుచేసుకున్న సాంకేతిక సహాయకులు ప్రత్యేకంగా ఫోన్లు చేసి మేనిఫెస్టోను వివరిస్తున్నారు. మీకేమైనా సమస్యలుంటే తెలపాలని ప్రచార కర్తలు కోరుతున్నారు. ప్రత్యేకంగా ఓటరు కార్డుకూడా వాట్సప్‌లో పంపిస్తా మని చెబుతున్నారు. చేరికలు జరిగితే బిగ్ బ్రేకింగ్ న్యూస్ అంటూ ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. సొంతపార్టీల హామీలు, ప్రత్యర్థుల ఆరోపణలు తిప్పికొడుతూ, వందలాది పోస్టులు పెడుతున్నారు. మొత్తం గా ఇప్పుడు సామాజిక మాధ్యమం ప్రధాన ప్రచార మాధ్యమంగా మారింది. ఒకప్పుడు పరిస్థితికి ఇప్పటి స్థితికి మార్పు ఎంతో ఉంది. ప్రతి ఒక్కరి చేతిలో స్మార్ట్ ఫోన్ ఉంది. ఇంట్లో డిజిటల్ టివి ఉంది. వీటన్నింటిని దృష్టిలో పెట్టుకుని అభ్యర్థులు ప్రచారం సాగిస్తున్నారు. ఇందులో ఎవరు మంచి..ఎవరు చెడు ఏది నిజం.. ఏది అబద్ధం అన్నది తేల్చుకోవడం ముఖ్యం. ఏదెలా ఉన్నా ఓటేయడం మరీ ముఖ్యం. అభ్యర్థుల ప్రచారం ఎలా ఉన్నా ప్రజలు ఆలోచించి, తెలివిగా ఓటేయాలి. లేకుంటే ఐదేళ్లపాటు మోసపోక తప్పదని గుర్తించాలి. ఎవరో ఏదో చెప్పారని వింటే గోసపడతాం. అందుకే ముందుగా ఓటేసి ప్రజాస్వామ్యాన్ని బతికించాలి. అందుకు అర్హులైన ఓటర్లంతా ఎన్నికల రోజు క్యూలో నిలబడి ఓటేస్తే చాలు.

# కామారెడ్డిలో రోజుకో కొత్త సమస్య

## కెసిఆర్ పోటీతో పెరుగుతున్న అసంతృప్తి
## మొన్నటి వరకు కామారెడ్డి మాస్టర్ ప్లాన్
## తాజాగా తెరపైకి నిజాం షుగర్స్ ప్యాక్టరీ

కామారెడ్డి,నవంబర్9 :

గజ్వేల్‌లో సిఎం కెసిఆర్ గెలుపు ఖాయమని, అక్కడ ఎవరూ ఆయనను ఓడించలేరన్న ప్రచారం ఉంది. అందుకు తగ్గట్లుగానే కెటిఆర్, హరీష్ రావులు ప్రచారం చేస్తున్నారు. అయినా కామారెడ్డిలో పోటీ చేయాల్సిన అవసరం,ఖర్మ ఎందుకొచ్చిందన్న అనుమానాలు కూడా ఉన్నాయి. దీనికి ఇప్పటి వరకు సరైన సమాధానం లేదు. కెసిఆర్ కామారెడ్డిలో గెలిస్తే భూమలు ధరలు పెరుగు తాయన్న వాదనను కెటిఆర్ తెచ్చారు. కెసిఆర్ నియోజకవర్గం అయితే అన్నిరంగాల్లో అభివృద్ది చెందుతుం దన్నారు. ఇదికూడా పెద్దగా నమ్మశక్యంగా లేదు. ఈక్రమంలో ప్రత్యర్థులు కూడా కెసిఆర్‌కు వ్యతిరేకంగా వ్యూహాలు పన్నుతున్నారు. కామారెడ్డి మాస్టర్ ప్లాన్ బాధితుల తరఫున నామినేషన్లు వేసేందుకు సిద్దమయ్యారు. వారందరినీ కెటిఆర్ పిలిచి మాట్లాడారు. ఇప్పుడు తెరపైకి కొత్త అస్త్రాన్ని తెస్తున్నారు. అదే నిజాం షుగర్స్ ఫ్యాక్టరీల అంశం. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీలకు ఇది ప్రచారాస్త్రంగా మారింది. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రధాన ప్రతిపక్ష పార్టీలైన కాంగ్రెస్, బీజేపీలు తాము అధికారంలోకి వస్తే వంద రోజుల్లో మూత పడ్డ నిజాం షుగర్స్ ఫ్యాక్టరీలను స్వాధీనం చేసుకుని ప్రభుత్వం ఆధ్వర్యంలో నడిపిస్తామని హామీలు ఇస్తున్నాయి. గతంలో కేసీఆర్ మాట ఇచ్చి తప్పారని గుర్తు చేస్తున్నారు. అయితే బీఆర్ఎస్ పార్టీ మాత్రం ఈ విషయంలో నోరు విప్పడం లేదు. తమది రైతు ప్రభుత్వమని, రైతులకు ఎవరూ చేయనంత మేలు చేశామని చెప్పుకుంటున్న కేసీఆర్ షుగర్ఫ్యాక్టరీలను ఎందుకు తెరిపించడం లేదని కాంగ్రెస్, బీజేపీలు ప్రశ్నిస్తున్నాయి. మెదక్, కామారెడ్డి, జగిత్యాల జిల్లాల్లో వీటినే ప్రచారాస్త్రాలుగా మలుచుకున్నాయి. అధికారంలోకి వస్తే వంద రోజుల్లోనే ఫ్యాక్టరీలను స్వాధీనం చేసుకుని ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిపిస్తామని హామీ ఇచ్చి గద్దెనెక్కాక మొత్తానికే మూత పడేలా చేశారని ఆరోపిస్తున్నాయి. వేలాది మంది రైతులకు తీరని నష్టం కలిగించడంతోపాటు, వందలాది కార్మికులను రోడ్డున పడేశారని విమర్శిస్తున్నాయి. నిజాం షుగర్స్? ఫ్యాక్టరీలను సర్వనాశనం చేసిన బీఆర్ఎస్?కు రైతులు గుణపాఠం చెప్పాలని కోరుతున్నాయి. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఫ్యాక్టరీలను తిరిగి తెరిపించేలా చర్యలు
తీసుకుంటామని చెబుతున్నాయి. కాగా, ఫ్యాక్టరీల గురించి ఏం మాట్లాడినా అది తమకు మైనస్ అవుతుందని భావిస్తున్న బీఆర్ఎస్ ఎక్కడా ఈ అంశాన్ని ప్రస్తావించడం లేదు. కామారెడ్డి జిల్లా బోధన్ సమీపంలోని శక్కర్ నగర్, జగిత్యాల జిల్లా మెట్‌పల్లి, మెదక్ జిల్లా మెదక్ మండలం మంబోజిపల్లిలోని నిజాం షుగర్ ఫ్యాక్టరీలు 2002 సంవత్సరం వరకు బాగానే నడిచాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో టీడీపీ ప్రభుత్వం నష్టాల సాకుతో 2002లో ఫ్యాక్టరీలను ప్రైవేటీకరించింది. జాయింట్ వెంచర్‌గా ఫ్యాక్టరీలను నిర్వహించేందుకు డెల్టా పేపర్ మిల్ యాజమాన్యానికి అప్పగించింది. భూములను తెగనమ్మారు. 2004 సంవత్సరంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన శాసనసభా సంఘం ఫ్యాక్టరీల స్థితిగతులు పరిశీలించి, చెరుకు రైతులు, కార్మికులతో మాట్లాడింది. ప్రైవేటీకరణ ఒప్పందాన్ని రద్దుచేసి ఫ్యాక్టరీలను తిరిగి ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని 2008లో నివేదిక సమర్పించింది. అయితే ఇది అమలుకు నోచుకోలేదు. తెలంగాణ ఏర్పాటైన తర్వాత 2014 అసెంబ్లీ ఎన్నికలప్పుడు టీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడితే వంద రోజుల్లో ఫ్యాక్టరీలను ప్రభుత్వ స్వాధీనం చేసుకొని పూర్వవైభవం తీసుకువస్తామని కేసీఆర్ ప్రకటించారు. ఎన్నికల్లో విజయం సాధించి టీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత 2015 ఆరంభంలో ఫ్యాక్టరీల స్వాధీన పక్రియ చేపట్టాలని సీఎం అధికారులకు ఆదేశాలు కూడా జారీ చేశారు. ఈ క్రమంలో ప్రభుత్వం ఫ్యాక్టరీల స్వాధీనానికి చర్యలు మొదలుపెట్టినా అడుగు ముందుకు పడలేదు. మూతపడి ఎనిమిదేండ్లవుతుండడంతో వినియోగంలో లేక ఫ్యాక్టరీల్లోని మెషినరీ తుప్పుపట్టి పాడైపోయింది. పెద్ద పెద్ద గోడౌన్లు వృథాగా మిగిలాయి. ఉద్యోగులు, కార్మికులు నివసించేందుకు నిర్మించిన బంగ్లాలు, క్వార్టర్లు, గెస్ట్‌హౌజ్‌లు శిథిలమవుతున్నాయి. ఫ్యాక్టరీ ఆవరణల్లో తుమ్మ చెట్లు మొలిచి చిన్నపాటి అడవులను తలపిస్తున్నాయి. సుమారు రూ.500 కోట్లకు పైగా విలువైన వందలాది ఎకరాల భూములు ఎందుకు పనికి రాకుండా పోయాయి. ఫ్యాక్టరీలు మూతపడడంతో ఉద్యోగాలు పోయి, ఉపాధి దొరక్క ఎంతోమంది కార్మికులు చెట్టుకొకరు పుట్టకొకరు అన్నట్టు బతుకు దెరువుకోసం వలస బాట పట్టారు. మనోవేదనతో కొందరు కార్మికులు గుండెపోటుతో, మరికొందరు అనారోగ్యంతో కన్నుమూశారు.

# కావలిలో సామాజిక సాధికార యాత్రకు బ్రహ్మరథం.

**-బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల అభివృద్ధే మన ప్రభుత్వ లక్ష్యం. -నాడు చెప్పాడు.. నేడు అభివృద్ధి చేసి చూపించాడు కావలి ఎమ్మెల్యే.**

ఆంధ్ర ప్రగతి కావలి నవంబర్ 09:

చెప్పాడంటే చేస్తాడంతే అనే మాటను సీఎం జగన్ నినాదంగా మార్చారని, సీఎం జగన్ పాలనపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి అన్నారు. గత ఎన్నికల్లో సీఎం జగన్ ఇచ్చి మాటను నిలబెట్టుకున్నారంటూ తాము గడప గడపకు వెళ్లినప్పుడు ప్రజలే చెబుతున్నారని సాధికార యాత్ర సభలో పేర్కన్నారు. నెల్లూరు జిల్లా కావలిలో గురువారం నాడు జరిగిన సామాజిక సాధికార యాత్రకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. పార్టీ శ్రేణులు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ నేతలతో సాగిన పాదయాత్రకు విశేష స్పందన లభించింది. కావలి జెండా చెట్టు సెంటర్ నుంచి బస్సు యాత్ర ప్రారంభంగా కాగా బీపీఎస్ సెంటర్ వద్ద భారీ జనసందోహంతో వైఎస్సార్ నేతలు బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మన ప్రభుత్వంలో ఎవరి రెకమెండేషన్ లేకుండా సంక్షేమం అందుతోందని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ఆర్థిక లబ్ధే ధ్యేయంగా పాలన సాగుతోందన్నారు. పేద ప్రజల పిల్లల భవిష్యత్తు కోసం నాడు నేడు, ఫీజు రియింబర్స్ మెంట్, ప్రజల ఆరోగ్యం కోసం ఆరోగ్య శ్రీ లాంటి నవరత్నాలతో సుపరిపాలన సాగుతోందన్నారు. కావలి కనక పట్టణం అవుతుందని బ్రహ్మం చెప్పినట్లు సీఎం జగన్ పాలనలో రామాయపట్నం పోర్టు వచ్చిందన్నారు. కావలికి సమీప పట్టణంలో ఉన్న ఈ పోర్టుతో చెన్నై, కలకత్తా తరహాలో భవిష్యత్తులో అభివృద్ధి జరుగతోందన్నారు. ఓ వైపు అబివృద్ధి మరో వైపు సంక్షేమంతో రాష్ట్రం దేశానికే దిక్సూచిగా మారుతోందన్నారు. ఫిషింగ్ హార్బర్ వస్తే రూ. 1200 కోట్ల



వ్యాపారం జరుగుతుందని దీంతో స్థానికంగా ఉపాది, వ్యాపారం జరుగుతాయని ఎమ్మెల్యే వివరించారు. సీఎం జగన్ పాలనలో వేసిన పునాదులే రేపటి ఏపీ భవిష్యత్తుకు మైలురాయిగా నిలుస్తాయన్నారు. అధికారంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలను భాగస్వామ్యులను చేస్తూనే అభివృద్ధి చేస్తున్న విషయాన్ని ప్రజలు గమనించాలన్నారు. చంద్రబాబు అధికారం తన పెత్తందారుల కోసం ఉపయోగిస్తే సీఎం జగన్ అదే అధికారాన్ని పేదల పక్షాన నిలబడ్డానికి ఉపయోగిస్తున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో పేదలే పెత్తందారులపై యుద్ధం చేయాలని కోరారు.

రాష్ట్ర సుపరిపాలనపై ఇప్పుడు జరుగుతున్నది సామాజిక సాధికార విజయ యాత్ర అని సీనియర్ నేత, రాజ్యసభ ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి రెడ్డి అన్నారు. మన ప్రభుత్వంలో వెనుకబడిన కులాలకు ఇస్తున్న ప్రాధాన్యత తెలుసని ఇది కొనసాగాలంటే సీఎం జగన్ ను ముఖ్యమంత్రిగా ఎన్నుకుంటేనే సాగుతాయని పేర్కొన్నారు. చంద్రబాబు మాయమాటలు, మోసపు హామీలపై ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

# రాహుల్,వరుణ్ గాంధీల భేటీ

**- తాజా రాజకీయాలపై పుకార్లు..షికార్లు**

న్యూఢిల్లీ,నవంబర్9 :

కాంగ్రెస్‌లో ఇందిర తరవాత సంజయ్ గాంధీదే ప్రధాన భూమిక. అయితే సంజయ్ అకాల మరణంతో రాజీవం గాంధీ అనివార్యంగా రాజకీయాల్లోకి వచ్చి ప్రధాని అయ్యారు. ఆయన మరణం తరవాత సోనియా, ఇప్పుడు రాహుల పార్టీకి పెద్దదిక్కుగా మారారు. సంజయ్ మరణం తరవాత ఆయన భార్య మేనకాగాంధీకి కాంగ్రెస్‌లో తావులేకుండా పోయింది. ఇప్పుడు మేనక, ఆమె తనయుడు వరుణ్ గాంధీలు బిజెపిలో ఎంపిలుగా ఉన్నా..పెద్దగా ప్రాధాన్యం లేని నేతలుగా ఉన్నారు. సొంతపార్టీ తీరుపైనే వరుణ్ గాంధీ విమర్శలు సంధిస్తున్నారు. ఈ క్రమంలో అనూహ్యంగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, భాజపా ఎంపీ వరుణ్ గాంధీ మంగళవారం కేదార్‌నాథ్‌లో కలుసుకోవడం ఆసక్తికర చర్చకు దారితీసింది. భాజపాకు దూరంగా ఉంటున్న వరుణ్- పార్టీ మారే అవకాశం ఉందన్న వార్తల నేపథ్యంలో ఈ పరిణామం ప్రాధాన్యం సంతరించుకుంది. వరుణ్ గాంధీ కాంగ్రెస్‌లోకి వస్తారని అనేకసార్లు వార్తలు రాగా తాజా భేటీతో అవి మరోసారి ఊపందుకున్నాయి. ఆయన తృణమూల్ కాంగ్రెస్‌లోకి వెళ్లే అవకాశం ఉన్నట్లు కూడా వినవస్తోంది. ప్రస్తుతం వరుణ్ గాంధీ పీలీభీత్ ఎంపీగా, ఆయన తల్లి మేనకా గాంధీ సుల్తాన్‌పుర్
ఎంపీగా కొనసాగుతున్నారు. కాంగ్రెస్ మాజీ అధినేత్రి సోనియా గాంధీ, మేనకా గాంధీ తోడికోడళ్లే అయినా వారిమధ్య అంతగా సఖ్యత లేదు. రాహుల్ కంటే వరుణ్ పదేళ్లు చిన్న. వీరిద్దరి మధ్య సుహృద్భావం ఉంది. 2011లో వరుణ్ తన వివాహానికి రావాల్సిందిగా రాహుల్‌ను స్వయంగా ఆహ్వానించారు. దానికి సోనియా, రాహుల్ హాజరుకాలేదు. వరుణ్, మేనకా గాంధీలను కాంగ్రెస్ పార్టీలోకి తీసుకోవడంపై సోనియా, రాహుల్ గాంధీలే ఒక నిర్ణయం తీసుకుంటారని పార్టీ నేతలు చెబుతున్నారు. రాహుల్, వరుణ్ భేటీ అనుకోకుండా జరిగిన ఓ సమావేశం. రాజకీయాల్లో ఏదైనా సాధ్యమే. వీరిద్దరూ మాట్లాడుకోవాలనుకుంటే మతపరమైన ప్రదేశాల్లో కాకుండా వేరే ప్రాంతాల్లో కలిసేవారు. వరుణ్- భాజపాకి వ్యతిరేక వైఖరి తీసుకోవడం వల్లే ఊహాగానాలు వస్తున్నాయి. కాంగ్రెస్‌లో ఆయన చేరికపై నిర్ణయం తీసుకునేది గాంధీ కుటుంబం మాత్రమే నని అందరికీ తెలిసింది. కేంద్రంలో అధికారాన్ని దక్కించుకోవాలంటే కీలకమైన ఉత్తర్‌ప్రదేశ్‌లో సత్తా చాటడం తప్పనిసరి. 80 లోక్‌సభ స్థానాలున్న ఉత్తర్‌ప్రదేశ్‌పై కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ అందుకే ప్రత్యేకంగా దృష్టి సారించారు. 2019 లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ కేవలం ఒక్క స్థానాన్ని గెలుచుకుంది. 2022 అసెంబ్లీ ఎన్నికల్లోనూ 2 ఎమ్మెల్యే సీట్లతో సరిపెట్టుకుంది. ఈ పరిస్థితుల్లో కీలకమైన యూపీలో పార్టీని బలోపేతం చేసేందుకు కాంగ్రెస్ నడుం బిగించింది. మాజీ మంత్రి అజయ్ రాయ్‌ను పీసీసీ అధ్యక్షుడిగా ప్రకటించింది. ఎస్పీ, బీఎస్పీకి చెందిన అనేకమంది నేతలను పార్టీలోకి చేర్చుకుంది. 'రాహుల్, వరుణ్ కలుసుకోవడంలో ఎలాంటి తప్పు లేదు. పార్టీ మార్పు వార్తలపై, భవిష్యత్తు కార్యచరణపై వరుణ్ స్పందించాల్సి ఉంది.

# సగటు మనిషిని వేధిస్తున్న ఫేక్ మెసేజ్‌లు

న్యూ ఢిల్లీ, నవంబర్ 9 :

టెక్నీలజీ పెరగడంతో సమాచారం అనేక విధాలుగా చేరుతోంది. సగటు భారతీయుడిని రోజుకు కనీసం 12 నకిలీ మెసేజ్‌లు వేధిస్తున్నాయి. ఈ-మెయిల్, టెక్స్, సామాజిక మాధ్యమాల ద్వారా వస్తున్న ఈ ఫేక్ మెసేజ్‌లను చదివి, నిర్ణయం తీసుకోవడానికి ఒక్కొక్కరు వారానికి కనీసం 1.8 గంటలు ఖర్చు చేస్తున్నారు. మెక్‌ఎఫీ నిర్వహించిన 'గ్లోబల్ స్కామ్ మెసేజ్' అధ్యయనంలో పాల్గొన్న భారతీయుల్లో 82 శాతం మంది ఫేక్ మెసేజ్‌లపై క్లిక్ చేసినట్లు తెలిపారు. మెసేజ్‌లు నమ్మదగినవిగానే కనిపిస్తాయని, స్పెల్లింగ్ మిస్టేక్స్ వంటివేవీ ఉండవని 49 శాతం మంది చెప్పారు. ఫేక్ జాబ్ నోటిఫికేషన్స్ బారినపడ్డామని 64 శాతం మంది చెప్పగా, బ్యాంక్ అలెర్ట్ మెసేజెస్ బుట్టలో పడ్డామని 52 శాతం మంది తెలిపారు. కృత్రిమ మేధ
(ఏఐ) వల్ల స్కామ్‌లు కూడా ఆధునికతను సంతరించుకోవడంతో, ప్రపంచంలోని వినియోగదారుల పై ఎలా ఉందో ఈ అధ్యయనంలో పరిశీలించారు. భారత్ సహా మొత్తం ఏడు దేశాల్లో ఈ అధ్యయ నం జరిగింది.

# 2022లో 75 లక్షల మందిలో టీబీ గుర్తింపు

న్యూఢిల్లీ, నవంబర్ 9 గత ఏడాది ప్రపంచ వ్యాప్తంగా 75 లక్షల మందిలో టీబీ (ట్యూబ ర్క్యులోసిస్) వ్యాధిని గుర్తించినట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ(డబ్ల్యూహెచ్‌వో) నివేదిక వెల్లడించింది. డబ్ల్యూహెచ్‌వో 1995 నుంచి టీబీ వ్యాధిగ్రస్థుల గణాంకాలు నమోదు చేస్తుండగా.. 2022లోనే రికార్డు స్థాయి కేసులు బయటపడినట్లు వెల్లడించింది. 192 దేశాలు, ఆయా ప్రాంతాల్లో సేకరించిన నమూ నాలు పరీక్షించిన అనంతరం వెల్లడైన వివరాల ఆధారంగా 'గ్లోబల్ ట్యూబర్క్యులోసిస్- 2023' నివేది కను డబ్ల్యూహెచ్‌వో విడుదల చేసింది. దీని ప్రకారం.. 2021లో 1.3 కోట్ల మంది, 2022లో 1.6 కోట్లు, టీబీతో బాధపడుతున్నట్లు అంచనా. కొవిడ్-19 ప్రభావం ఉన్నప్పటికీ దాన్ని అధిగమించి 2022లో రోగులకు వైద్య చికిత్స అందించడంతో కోలుకున్నవారి సంఖ్య గణనీయంగా ఉందని పేర్కొంది. 2020, 2021లో భారత్, ఇండోనేసియా, ఫిలిప్పీన్స్‌లో 60శాతానికిపైగా కొత్త కేసులు తగ్గాయి. 2019తో పోల్చితో 2022లో ఎక్కువ బాధితులు కోలుకున్నట్లు నివేదిక పేర్కొంది.